క్లుప్తంగా

రైతన్నలకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: అకాల వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లిందని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నదాతలకు అండగా ఉన్నారని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం దెందులూరు, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే రైతులతో మాట్లాడారు. అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం తడిచినా, మొలకెత్తినా ప్రభుత్వం కొంటుందన్నారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న రైతులు అధైర్యపడవద్దన్నారు. సీఎం జగనన్న రైతు పక్షపాతి అని అందరికీ తెలిసిందేనన్నారు. అన్నదాతలకు ఏ విధమైన నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని, ధాన్యం తడిసినా, మొలకెత్తినా చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆవేదన చెందవద్దని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.

వాతావరణ మార్పులతో ఆరోగ్య సమస్యలు



బువ్వనపల్లిలో ఇంటిలో దోమల నివారణ మందును పిచికారీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

నిడమర్రు: వాతావరణ మార్పులతో జ్వరం, జలుబు వంటి ఆరోగ్య సమస్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ కె. భాగ్యశ్రీ అన్నారు. శుక్రవారం బువ్వనపల్లిలో పలు ప్రాంతాల్లో డాక్టర్ భాగ్యశ్రీ పర్యటించి అవసరమైన చోట్ల శానిటేషన్ కార్యక్రమాలు చేయించి దోమల నివారణ మందును ఇళ్లలోనూ ఇంటి పరిసరాల్లోనూ పిచికారీ చేయించారు. గ్రామంలో తాజాగా నాలుగు జ్వరం కేసులు నమోదైనట్లు తెలిపారు. వీరందరికీ స్థానిక వైద్య సిబ్బంది తగిన చికిత్స అందించేలా ఏర్పాట్లు చేసామన్నారు. అనంతరం వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ రికార్డులు ఆమె పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఆరోగ్య విస్తరణ అధికారి పి. కృపావరం తదితరులున్నారు.

పాఠశాలలకు నాణ్యమైన వంట పాత్రలు

భీమడోలు: జగనన్న గోరుముద్ద పథకంలో పాఠశాలలకు ప్రభుత్వం నాణ్యమైన వంట పాత్రలను పంపిణీ చేసింది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాలలకు స్టెయిన్‌లెస్ వంట పాత్రలను సరఫరా చేసింది. గరిటెలు, బేసిన్లు, దబరాలు, కళాయిలుతో పాటు వంట సామగ్రిని అందించింది. దీనితో విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. 2010లో పాఠశాలలకు ప్రభుత్వం అల్యూమినియం వంట పాత్రలను అందించగా దీనితో ఇప్పటి వరకు మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వాటితో సర్దుకుపోతున్నారు. ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడంతో విద్యార్థులు సంఖ్య పెరుగుతోంది. దీనితో గతంలో ఉన్న వంట పాత్రల్లో వారికి మధ్యాహ్న భోజనం తయారీ చేయడానికి నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఎండీఎం నిర్వాహకులు సమస్యలను గుర్తించి వంట సామగ్రిని అందించింది. బడి విద్యార్థులకు పరిశుభ్రమైన వంట చేసేందుకు ఐదు కిలోల నుంచి 25 కేజీల వరకు వండేలా వంట పాత్రలను అందించింది. భీమడోలు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలలు 44కు వంట పాత్రలు చేరాయి. మండల విద్యాధికారులు ఈదుపల్లి శ్రీనివాసరావు, ఏవీఎస్ఎన్ భాస్కర్‌కుమార్‌లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు కొవ్వలిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

దెందులూరు: కొవ్వలి సాల్వేషన్ ఆర్మీ చర్చిలో శనివారం కోర్ ఆఫీసర్ మేజర్ సుబ్బారావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నారు. ముఖ్య అతిథిగా సాల్వేషన్ ఆర్మీ డివిజనల్ కమాండర్ మేజర్ మోషే, మేరీ కుమారి విచ్చేస్తారన్నారు. సంఘస్తులు, సంఘ పెద్దలు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని మేజర్ సుబ్బారావు కోరారు.

కొల్లేరులో వైఎస్సార్ సీపీ ఘన విజయం తథ్యం

ఏలూరు రూరల్ : రానున్న ఎన్నికల్లో కొల్లేరు గ్రామాల్లో మరోసారి వైఎస్సార్ సీపీ విజయ దుందుభి మోగించనుందని కొల్లేరు నాయకుడు, మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు అన్నారు. శుక్రవారం ఏలూరు రూరల్ మండలం గుడివాకలంకలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్ పరివేక్షణలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. నాలుగురోడ్ల సెంటర్‌లో పార్టీ జెండా ఎగరవేశారు. ఎంపీటీసీ మోరు రజని, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, బొడ్డు సతీష్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన

- పలు గ్రామాల్లో ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'
- వైఎస్సార్ సీపీ నాయకులకు ఘన స్వాగతం



నిడమర్రు: పత్తేపురంలో సంక్షేమ బ్రోచర్లు లబ్ధిదారులకు అందిస్తున్న మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, పార్టీ శ్రేణులు



ఉంగుటూరు: బొమ్మిడిలో సంక్షేమ కరపత్రాలు అందిస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ మంగారావు



భీమడోలు: అంబర్‌పేట సచివాలయం వద్ద అభివృద్ధి ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కనమాల రామయ్య, సర్పంచ్ తదితరులు

నిడమర్రు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పాలన కొనసాగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ అన్నారు. శుక్రవారం పత్తేపురం గ్రామ సచివాలయం పరిధిలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డును సత్యకుమార్ ప్రారంభించి పార్టీ జెండాను ఎగురవేశారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి ప్రజల తీర్పును కోరారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సంకు సత్యకుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ గత ప్రభుత్వానికి జగన్ ప్రభుత్వ పనితీరు తేడా గమనించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగనన్నకే మరోసారి పట్టం కట్టాలని సత్యకుమార్ కోరారు. జెడ్పీటీసీ కోడే కాశీ మాట్లాడుతూ పత్తేపురం సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లుగా రూ.19 కోట్లు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. గ్రామంలోని మంచినీటి చెరువు వద్ద ఉన్న దివంగత సీఎం వైఎస్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రరాజు అప్పల రాజు, ఎంపీటీసీ బొక్కా వెంకటలక్ష్మి, మండల యువజన విభాగం అధ్యక్షులు వేగేశ్న గోవిందరాజు, పత్సమట్ల సత్యనారాయణ రాజు, వేగేశ్న శాంతరాజు, పల్లి భాస్కర వెంకట చల్లారావు, రొక్కల శ్రీను తదితరులున్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి సీఎం జగన్‌కే సాధ్యం

భీమడోలు: రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే సాధ్యమని భీమడోలు ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. అంబర్‌పేట సచివాలయం వద్ద శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామంలో జరిగిన రూ.24.24కోట్ల పనుల వివరాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు. సభకు సర్పంచ్ ఏపూరి భానుదీపిక రాంబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కనమాల రామయ్య మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటింటికీ సంక్షేమ ఫలాలను అందిస్తుండడంతో వారంతా ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. కురెళ్లగూడెం నుంచి అంబర్‌పేట మీదుగా ఎం.నాగులపల్లి వరకు నిర్మించిన రోడ్డు ప్రజలు, రైతులు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ప్రతిపక్షాలు ఏకమై ప్రజలను మభ్య పెట్టేందుకు చేస్తున్న హామీలను నమ్మవద్దన్నారు. అనంతరం సచివాలయం పరిధిలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి గత పాలన, ప్రస్తుత పాలనపై ప్రజలకు వివరించారు. వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సచివాలయాల కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, కురెళ్లగూడెం సర్పంచ్ గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, సొసైటీ డైరెక్టర్ సవలం నాని, గ్రామ పార్టీల అధ్యక్షులు రామిశెట్టి శ్రీనువాసరావు, కర్రి శ్రీను, పెచ్చెట్టి నాగు, నాయకులు కొడుదుల సురేష్, రామిశెట్టి గోపి, జంగం శివ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొమ్మిడిలో రూ.22 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం

ఉంగుటూరు: బొమ్మిడి గ్రామంలో జగనన్న ప్రభుత్వం వచ్చాక నాలున్నరేళ్లుగా రూ.22 కోట్లు అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం ఖర్చు చేసిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ వెంకట మంగారావు అన్నారు. శుక్రవారం బొమ్మిడిలో ముఖ్యమంత్రిగా జగన్‌మోన్‌హన్‌రెడ్డి ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో అందించిన రూ.22 కోట్లు సంక్షేమ, అభివృద్ధికి సంబంధించిన బోర్డును పార్టీ శ్రేణులు ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు జగన్ ప్రభుత్వం వచ్చిననాటి నుంచి పేదల జీవితాల్లో వచ్చిన మార్పులను మండల కన్వీనర్ మంగారావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మితో కలిసి వివరించారు. అన్ని వర్గాలకు పథకాలు అమలు చేస్తున్న జగనన్నకు ముఖ్యమంత్రిగా మరోసారి అవకాశం కల్పించాలని చేబ్రోలు సొసైటీ అధ్యక్షుడు ఎలిశెట్టి బాబ్జి కోరారు. ముందుగా వైఎస్సార్ సీపీ జెండాను గ్రామంలో ఆవిష్కరించారు. మండల సచివాలయాల కన్వీనర్ పెరుగొండ బాలకృష్ణ,, వైస్ ఎంపీపీ మేడవరపు ఈశ్వరి విద్యాలక్ష్మి, బొమ్మిడి సొసైటీ అధ్యక్షుడు మేడవరపు మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాతం నారాయణరావు, గ్రామ సచివాలయ కన్వీనర్ బాధరాల సుబ్రహ్మణ్యం, సీనియర్ నేతలు మేడవరపు కిరణ్, మత్స్య కార సొసైటీ అధ్యక్షుడు తాటిపాక వరహాలుబాబు, మద్దాల త్రిమూర్తులు, తాటిపాక చిట్టిబాబు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యల పరిష్కారానికి ట్యాంకుల నిర్మాణం



కొక్కిరపాడులో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



వడ్డిగూడెంలో ఓహెచ్ఎస్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు

పెదపాడు: ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణంతో ప్రజలకు మంచినీటి సమస్య తీరనుందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని కొక్కిరపాడులోని ప్రజలకు సక్రమంగా నీరు అందించేందుకు కొక్కిరపాడు ఎస్సీ ఏరియాలో జల జీవన్ పథకంలో భాగంగా రూ.26లక్షల వ్యయంతో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేపట్టనున్నారని చెప్పారు. ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల హైవే నుంచి కొక్కిరపాడు వెళ్లే రహదారిని అభివృద్ధి చేశామన్నారు. గ్రామంలో రెండు సచివాలయాలు, రెండు ఆర్‌బీకేలు, 2 వెల్‌నెస్ సెంటర్లు నిర్మించామన్నారు. రానున్న ఎన్నికల్లో మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని బలపర్చాల్సిన అవసరముందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీడీవో ఎస్ సూర్యకుమార్, వట్రపు కోటిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు మంచినీటి సౌకర్యం మెరుగుపర్చేందుకు కృషి

పెదపాడు: ప్రజలు మంచినీటి సౌకర్యం మెరుగుపర్చేందుకు జలజీవన్ మిషన్ నిధులు రూ.36లక్షలతో ఓహెచ్ఎస్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీపీ బత్తుల రత్నకుమారి తెలిపారు. పెదపాడు మండలంలోని వడ్డిగూడెంలో రూ.36లక్షల వ్యయంతో ఓహెచ్ఎస్ఆర్‌కు శంకుస్థాపన చేసారు. ఎంపీపీ బత్తుల రత్నకుమారితో కలిసి శంకుస్థాపన చేసారు. ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, నర్సాపురం నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు ఈ సందర్భంగా మాట్లాడారు. ఈకార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, ముంగర రమేష్, బత్తుల ఏసురాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ల స్వాధీనం



దాబాలో గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

పెదవేగి : కొప్పులవారిగూడెం సమీపంలో ఏడో మైలు వద్ద ఉన్న దాబాలో అక్రమంగా వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు. విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్‌కు వచ్చిన సమాచారం ఆధారంగా దాబాపై దాడిచేయగా గృహ అవసరాలకు వినియోగించే ఏడు గ్యాస్ బండలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకున్నామని రంజిత్‌కుమార్ తెలిపారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ బండల విలువ రూ.20,770 అని చెప్పారు. దాబా యజమాని, ద్వారకాతిరుమల మండలం దేవినేనివారిగూడెంనకు చెందిన చెరుకూరి మల్లికార్జునరావుపై 6ఏ, 71 చట్ట ప్రకారం కేసు నమోదు చేశామని ఆయన వివరించారు. ఈ తనిఖీలో సివిల్ సప్లై డీటీ ప్రమోద్‌కుమార్, తదితరులు ఉన్నారు.

నిబంధనల మేరకే మందులు వాడాలి



పెదవేగి పీహెచ్‌సీలో గో బ్లూ కార్యక్రమంలో వైద్య సిబ్బంది

పెదవేగి : వైద్యులు సూచించిన నిబంధనల మేరకే మందులు వాడాలని పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ పూర్ణిమ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం పీహెచ్‌సీ ఆవరణలో గో బ్లూ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వరల్డ్ యాంటీ మైక్రో వీక్ అవగాహన కార్యక్రమం సెంట్రల్ గవర్నమెంట్ నిర్దేశించిన ప్రకారం ఈ వారాంతం 18 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. తగు మోతాదులో డాక్టర్లు, వైద్య సిబ్బంది నిర్ణయించిన మందులను మాత్రమే వాడాలని డాక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ విజిటర్ యామిని, ఫార్మసిస్టు సద్దాని, ల్యాబ్ టెక్నీషియన్ కోటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు విజయవర్ధన్ బట్టు, మాత ప్రసాద్, గుజ్జల సంపత్ వివిధ సెంటర్ల నుంచి వచ్చిన ఆశా కార్యకర్తలు, వైద్య ఉద్యోగులు బ్లూ రంగు దుస్తులు ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

పట్టాభి సీతారామయ్య సేవలు చిరస్మరణీయం



పట్టాభి సీతారామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బ్యాంకు మేనేజర్ హనుమంతు భవానీ, వగ్వాల భాస్కర్ తదితరులు

భీమడోలు: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడు, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. డాక్టర్ పట్టాభి సీతారామయ్య 143వ జయంత్యుత్సవాన్ని ఆయన స్వగ్రామం గుండుగొలనులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టాభి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో సీతారామయ్య విగ్రహానికి యూనియన్ బ్యాంకు మేనేజర్ హనుమంతు భవానీ, పెద్దలు వగ్వాల విజయ వెంకట భాస్కర్, అభ్యుదయ సంఘం అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ మామిళ్లపల్లి కాశీహనుమాన్ బాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంకును స్థాపించి ప్రతి ఒక్కరినీ పొదుపు వైపు నడిపించి వారి కుటుంబాలు ఆర్థిక స్వావలంబన సాధించేలా కృషి చేసిన మహనీయుడు పట్టాభి అని కొనియాడారు. తెలుగువాని ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇమిడింప చేసిన మహాయోధుడన్నారు. సంఘం అధ్యక్షుడు మామిళ్లపల్లి కాశీబాబు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంకు యూనియన్ బ్యాంకులో విలీనం కాక ముందే ఆ బ్యాంకు చైర్మన్ గ్రామాన్ని సందర్శించి విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, కుటీర పరిశ్రమల స్థాపనలో ప్రగతి సాధించేలా కృషి చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. మేనేజర్ హనుమంతుభవానీ మాట్లాడుతూ బ్యాంకు పరిధిలోని ప్రజలకు చేరాల్సిన సేవలన్నింటినీ అందించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. గుండుగొలను యూనియన్ బ్యాంకులోని పట్టాభి చిత్రపటానికి బ్యాంకు సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంఘం ప్రధాన కార్యదర్శి బొల్లిన కోటేశ్వరరావు, బ్యాంకు డిప్యూటీ మేనేజర్ వి.శ్రీనివాస్, పెద్దలు వగ్వాల వెంకట విజయ భాస్కర్, చిట్టి రవి, వగ్వాల హేమ సుబ్బారావు పాల్గొన్నారు.

వట్లూరు గ్రామ సచివాలయంలో ట్రైనీ కలెక్టర్ పరిశీలన



వట్లూరులో గ్రామ సచివాలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్ భానుశ్రీ

పెదపాడు: గ్రామాల్లో సచివాలయాల పరిధిలోని పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరును ట్రైనీ కలెక్టర్ భానుశ్రీ పరిశీలించారు. వట్లూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గ్రామ సచివాలయం-1, 3లో ట్రైనీ కలెక్టర్ భానుశ్రీ శుక్రవారం పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆమె పరిశీలించారు. గ్రామ సచివాలయానికి వచ్చి ప్రజలు విన్నవించిన సమస్యలను పరిష్కరిస్తున్న విధానాన్ని ఉద్యోగులు ఆమెకు వివరించారు. శిక్షణలో భాగంగా వట్లూరు గ్రామ సచివాలయానికి వచ్చినట్లు ఆమె తెలిపారు.

వైభవంగా పాండురంగ స్వామి ఆలయ ఉత్సవాలు



చేబ్రోలులో నిప్పుల గుండం చుట్టూ కోలాట నృత్యం చేస్తున్న కళాకారులు

ఉంగుటూరు: చేబ్రోలు పాండురంగ స్వామి ఆలయంలో ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన నిప్పుల గుండం తొక్కే కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కోలాట నృత్యాలు, భజన కార్యక్రమాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. మురళీకృష్ణ, పాండురంగ సమాజ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నిప్పుల గుండం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఏటా ఈ కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. సంతానప్రాప్తి కలిగేందుకు నవ దంపతులు, మహిళలు నిప్పుల గుండాన్ని తొక్కితే సంతానం కలుగుతుందని నమ్మకం. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణం ప్రమాదకరం

నిడమర్రు: ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేస్తా మని నిడమర్రు సీఐ కె. సుభాష్ హెచ్చరించారు. శుక్రవారం నిడమర్రు పోలీస్ స్టేషన్‌లో మండలంలోని ఆటోయూనియన్ సభ్యులతో సీఐ సుభాష్ సమావేశం ఏర్పాటు చేసి రహదారి భద్రతపై అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే మానవత్వంతో ఆటోవాలాలు స్పందించి బాధితులను స్థానిక వైద్యశాలలకు తరలించాలని వారికి పోలీస్ తరుపున ప్రత్యేక అభినందన ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సై ఆర్. శ్రీను ఉన్నారు.

ఎన్నికల హామీలన్నీ అమలు చేసిన సీఎం జగన్



సమావేశంలో మాట్లాడుతున్న జానంపేట బాబు, చిత్రంలో ఎంపీపీ తాతా రమ్య

పెదవేగి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు అండగా నిలిచారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ప్రతి ఇంటికీ, ప్రతి పౌరుడికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూర్చిన మేలును వివరిస్తూ రూపొందించిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని శుక్రవారం పెదవేగి మండలం భోగాపురం గ్రామ సచివాలయం వద్ద పల్లెకు పోదాం కార్యక్రమం ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నాలుగున్నర ఏళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని అందరికీ క్షుణ్ణంగా తెలియజెప్పేలా, గత సర్కారుకు - వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి, సంక్షేమ పథకాల ప్రదర్శన ఫ్లెక్సీని ఎంపీపీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ దిమ్మిటి నాగమల్లేశ్వరి, ఉప సర్పంచ్ అబ్బదాసు రూతు, మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, కొప్పాక సొసైటీ చైర్‌పర్సన్ చళ్ళగొళ్ల భూస్వామి, మరీదు బాలస్వామి, దిమ్మిటి రమేష్, మేడికొండ కృష్ణారావు, ఈఓఆర్డీ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది వలంటీర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ రంగంలో ఎక్కువ ఉద్యోగావకాశాలు

గణపవరం: ప్రస్తుత పరిస్థితుల్లో బ్యాంకింగ్ రంగంలోనే అధిక ఉద్యోగావకాశాలున్నాయని, విద్యార్థులు ఈ రంగంలో ప్రవేశానికి కృషి చేయాలని షైన్ డైరెక్టర్ డీవీవీ చినసత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం గణపవరం చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో కెరీర్ గైడెన్స్‌సెల్, ఇంక్లూసివ్ సెంటర్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సత్యనారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ పూర్తిచేస్తే బ్యాంకింగ్ రంగం, సేవల రంగాల్లో అపారమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కాలేజి ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకుని నిరంతరం శ్రమించాలని సూచించారు. సదస్సులో అధ్యాపకులు జి.వెంకటరమణ, స్వరూప రాణి, టి.అక్కిరాజు, శ్రీనివాస్, చైతన్య, షైన్ ఫ్యాకల్టీ ప్రసాద్ పాల్గొన్నారు.